www.spmvv.ac.in

# SPMVV IN NEWS

JULY,2026 | VOLUME 3, ISSUE 7










ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్, వేదికపై జేసీ గోవిందరావు, ఎస్పీ సుబ్బరాయుడు, వీసీలు నరసింగరావు, ఉమ తదితరులు

## ప్రశాంత జీవనశైలికి యోగా చక్కటి మార్గం

**తిరుపతి (విద్య, ఎస్వీయూ), న్యూస్‌టుడే:** ఆరోగ్యకరమైన జీవితానికి, ప్రశాంత జీవన విధానానికి యోగా చక్కటి మార్గమని, మారుతున్న జీవనశైలి ఆహారపు అలవాట్ల ద్వారా కలిగే రుగ్మతల నుంచి ఉపశమనం పొందాలంటే యోగాభ్యాసం తప్పనిసరని కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఆదివారం 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా ఎస్వీయూ తారకరామా స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి యోగాంధ్ర కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఎస్పీ సుబ్బరాయుడు, జేసీ ఆర్.గోవిందరావు, ఎస్వీ, మహిళా వర్సిటీల వీసీలు నరసింగరావు, ఉమ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, భాజపా జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, డీఆర్వో జి.నరసింహులుతో కలిసి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అందరితో సమాజహితం కోసం బాధ్యతగా వ్యవహరిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కలెక్టర్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా యోగా ఆవశ్యకతను విశ్వవ్యాప్తం చేసేలా భారత ప్రధాని నరేంద్ర మోదీ కృషితో ఏటా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారని, ఈ ఏడాది నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్న అధికారులందరికీ ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు.

## యోగా వేడుకలు ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో వ్యాయామ విభాగం, వెల్‌నెస్ సెంటర్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆ విభాగం హెడ్ సారాసరోజిని తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం వర్సిటీ భద్రతా సిబ్బందితో యోగాసనాలు చేపట్టారు. 18న సిబ్బంది, పరిశోధకలకు, 19న బోధనేతర మహిళా సిబ్బంది, 19న అధ్యాపకులు, 20న విద్యార్థినులతో యోగా చేయిస్తున్నట్లు తెలిపారు. నాలుగు రోజులు పాటు ప్రతిరోజు సాయంత్రం గంట సేపు యోగాసనాలు నిరపిస్తున్నట్లు పేర్కొన్నారు. 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో మహిళ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ వి ఉమ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులు, సిబ్బందితో కలిసి ఉదయం 7:30 నుంచి 8:30 వరకు యోగాసనాలలో పాల్గొంటారని తెలియజేశారు.

## యోగాతో ఆరోగ్యం



రుయాలో కార్యక్రమం ప్రారంభిస్తున్న రోజారమణి

**తిరుపతి(వైద్యవిభాగం, మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే:** ఆరోగ్యకర జీవితానికి యోగా ఉత్తమ మార్గమని రుయా సర్జరీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ రోజారమణి పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా వైద్య విద్యార్థులు బుధవారం గంటపాటు యోగాసనాలు వేశారు. ఫిజికల్ డైరెక్టర్ శరవణ తదితరులు పాల్గొన్నారు. ప్రతిఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలని శ్రీపద్మావతి మహిళా వర్సిటీ వ్యాయామ విభాగాధిపతి శారాసరోజిని తెలిపారు. వర్సిటీ కార్మికులకు ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇచ్చారు. తితిదే పరిధిలో జరిగిన కార్యక్రమంలో జేఈవో డా.శరత్ పాల్గొన్నారు.



ఆసనాలు వేస్తున్న మహిళా వర్సిటీ సిబ్బంది

## మహిళా వర్సిటిలో 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర'

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఉన్నత విద్యమండలి ఆదేశాల మేరకు పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశ్వవిద్యాలయ ప్రాంగణం, తరగతి గదులు, ప్రయోగశాలలను శుభ్రం చేశారు. అలాగే సంబంధిత విభాగాలలో ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర పొడి వ్యర్థాలను తొలగించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య ఐవి.లలితా కుమారి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు, వాలంటీర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొని పరిశుభ్రతా కార్యక్రమాలను చేపట్టారు.



## మత్తుకు బానిసైతే భవిష్యత్ మసకే

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఒక్కసారి మత్తుకు అలవాటుపడితే ఉజ్వల భవిష్యత్తును కోల్పోతారని, మాదకద్రవ్యాలు సామాజిక, ఆర్థిక, ఆరోగ్య సమస్యగా మారాయని మహిళా వర్సిటీ అధ్యయన కేంద్రం అసోసియేట్ ప్రొఫెసర్ డా.కె.హైమావతి హెచ్చరించారు. ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం-2026ను పురస్కరించుకుని "నషా ముక్త భారత్ అభియాన్, వికసిత్ భారత్‌కి పెహచాన్"లో భాగంగా బుధవారం ఎమ్మార్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యుక్త వయసులో కొత్త ప్రయోగాల పేరుతో యువత మాదకద్రవ్యాలకు బానిసవుతున్నారని, దీనివల్ల నరాల బలహీనత, మానసిక ఒత్తిడి, నేర ప్రవృత్తి, హింస పెరుగుతున్నాయని ఆమె వివరించారు. తల్లిదండ్రుల నిర్లక్ష్యం, ఇంట్లో గొడవలు, స్నేహితుల ప్రభావం, మానసిక కుంగుబాటు మత్తుకు దారితీస్తున్నాయన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి వికసిత్ భారత్ లక్ష్యంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా దుష్ప్రభావాలు, నివారణ చర్యలను వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్.హరినాథ రెడ్డి, ప్రాజెక్టు అసిస్టెంట్లు డా.ఎం.ఇంద్రాణి, ప్రీతి, విద్యార్థులు పాల్గొన్నారు.



## Students Key to Drug-Free Society: Expert



DECCAN FREEDOM NEWS
Tirupati

Students have a crucial role in eliminating drug abuse and creating awareness in society, said Dr. E. Kona Prabha, Associate Professor at Sri Padmavati Mahila Visvavidyalayam. She was addressing an awareness programme on "Drug Abuse and Its Consequences" organised for engineering students as part of the Nasha Mukt Bharat Abhiyaan – Viksit Bharat Ki Pehchaan campaign marking the International Day Against Drug Abuse and Illicit Trafficking.

Dr. Kona Prabha said lack of awareness, mental stress, peer pressure and experimentation are driving many young people towards drugs and ganja, putting their future at risk. She explained that substance abuse has serious physical, mental and social consequences, affecting individuals, families and society.

She urged students to stay away from drugs and other harmful habits, maintain discipline and self-confidence, and work towards achieving their goals. The programme also highlighted the significance of the International Day, the 2026 theme, the harmful effects of drug abuse, preventive measures and provisions of the NDPS Act.

At the end of the programme, students took an anti-drug pledge. Project Assistants Dr. M. Indrani and V. Preeti from the Women's Studies Centre, along with engineering students, participated in the awareness programme.





SPMVV celebrated International Yoga Day with great enthusiasm, highlighting the importance of yoga for physical, mental, and spiritual well-being. Faculty members, students, research scholars, and Staff actively participated in yoga sessions . The event reinforced commitment of the university to holistic wellness

Published by: Central Networking Facility (CNF), Sri Padmavati Mahila Visvavidyalayam (Women's University), Tirupati-517502